17వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం ఏప్రిల్ 27 2024 పేజీలు 8

# రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ పర్సనల్ ల రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని 930 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ పర్సనల్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు డి.ఎం. నింజె, అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, సంభందిత తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా







**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** సెక్టోరల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల గైడ్ లైన్స్ చదవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం ఐడిఓసీలో సమావేశ మందిరంలో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సెక్టోరల్ అధికారికి ఎన్నికలకు సంబంధించిన విధులు తెలిసి ఉండాలని, గైడ్ లైన్స్ చదవాలన్నారు. తన పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు పరిశీలించి, లేని సదుపాయాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, సి.సి.కెమెరాలు వంటి వాటిని పరిశీలించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం పూట, సాయంత్రం పూట వచ్చే ఆస్కారం ఉంటుందని, ఒకేసారి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లు పరిశీలించు కోవాలని తెలిపారు. ఉదయంపూట ఓటు హక్కు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నా మని తెలిపారు. పోలైన ఓట్ల వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంపవలసి ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సెక్టో రల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకోవాలనీ, సరిగా అన్ని సౌకర్యాలు ఉన్నట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

◆బిఆర్ఎస్‌ను వీడిన కొడిమ్యాల మండల నాయకులు, కార్యకర్తలు

◆ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

◆కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 26 :** పార్లమెంటు ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరుగా కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు 500 మంది బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొడిమ్యాల ఎంపీపీ మేన్నేని స్వర్ణలత రాజా నర్సింగరావు, వైస్ ఎంపీపీ

-మిగతా2లో

## రైతు రుణమాఫీ వెంటనే చేస్తే

# ఎంపీ అభ్యర్థిత్వం ఉపసంహరించుకుంట

◆నిజాంబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (26) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ వెంటనే చేస్తే నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటారని బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ, వేముల కుర్తి, గోదుర్ గ్రామాల్లో జగిత్యాల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో కలిసి . కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెంది రైతులు అన్ని వర్గాల ప్రజలు ఆనందించే సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రైతుల ను మహిళలను మోసం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తే గపార్లమెంట్లో తెలంగాణ రాష్ట్ర ఎంపీల గళం వినిపించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పలు గ్రామాల్లో బాజిరెడ్డిని, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంధ్యని శాలువా పూలమాలలతో సత్కరించి గ్రామంలోనికి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజల భీమేశ్వరి, సర్పంచులు సున్నం నవ్యశ్రీ, దోంతుల శ్యామల,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డీ, నాయకులు ఎల్లాల దశరథ్ రెడ్డి ,సున్నం సత్యం, పోతరాజు శివరాజం, దోంతుల తుకారం, దోమకొండ చిన్న రాజన్న, కంతం రమేష్, జాజాల జగన్ రావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే..

# ప్రజల సొమ్మును ప్రజలకు అప్పగిద్దాం

◆ఎవడబ్బ సొమ్మని ప్రజాధనాన్ని అతని అంబానీలకు దారాదత్తం చేస్తారు..?

◆హుస్నాబాద్ బిడ్డగా మీ గౌరవాన్ని రెట్టింపు చేస్తా

◆దమ్ముంటే లెక్కలు తీసుకొని రండి ఎంపీలుగా మీరు అభివృద్ధి చేశారా లేక నేను చేశానో చూద్దాం

◆బండి సంజయ్, వినోద్ కుమార్ లకు మంత్రి పొన్నం సవాల్



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 26 :** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అంబానీ, అదానిల వద్ద మురుగుతున్న ప్రజాధనాన్ని వెలికి తీసి, ఎవరి సొమ్ము వారికి అప్పగిస్తామని, ఆ బాధ్యత కేంద్రంలో అధికారంలోకి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుం టుందని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఆకాంక్షిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని చిగురుమామిడి మండల కేంద్రాల్లో వేలాదిమంది కార్యకర్తలతో నిర్వహించిన భారీ రోడ్ షోల అనంతరం మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్స్ లో పార్టీ శ్రేణులు, ఓటర్లను ఉద్దేశించి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. 2004నుండి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసి దేశాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దిందని, అనంతరం కేంద్రంలో బిజెపి

-మిగతా2లో

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**మొదటి పేజీ తరువాయి...**పర్లపల్లి ప్రసాద్, పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముమ్మడి రామస్వామి, ఎంపిటిసి సభ్యులు చీకట్ల సింధు మహేష్, సామల లక్ష్మణ్, సుజాత వినోద్, సుజాత శోభన్, మ్యాక మరియా రవీందర్, నసీరుద్దీన్, సర్పంచులు అంబటి లత తిరుమలేష్, సామంతుల ప్రభాకర్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, పులి మనోహర్, మాజీ ఎంపిటిసి సభ్యులు బొడ్ల సతీష్, దొంతరవేణి పుష్ప దేవయ్య, సమిరిశెట్టి విమల సురేష్, వికృతి నాగరాజ్, నేరెళ్ల మహేష్, సింగిల్ విండో డైరెక్టర్స్ దుబ్బాక రాధ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.గంగాధరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వీరికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు విలువ లేదని పేర్కొన్నారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి అవకాశం ఇస్తూ, పార్టీ కోసం కష్టపడ్డ వారిని నిర్లక్ష్యం చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకుల ఒంటెద్దు పోకడతో విసిగిపోయినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మకంతో ఆ పార్టీలో చేరినట్టు నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందన్నారు పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి చెందడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రవీణ్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడ్డ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ని ఆయన స్వగ్రామం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ తో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.కలిసికట్టుగా అందరం కలిసి పనిచేద్దాం మీసహకారం కావాలనీ రాజేందర్ రావు కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నామని కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

## పూరి గుడిసె దగ్ధం..

**-20వేల నగదు తో పాటు నిత్యావసర వస్తువులు దగ్ధం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధమైంది. కమాన్ పూర్ గ్రామపంచాయతీ లోని బాపూజీ నగర్ పరిధి లో కామెర లక్ష్మయ్య కు చెందిన పూరిగుడిసె శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు తెలుస్తోంది. నిరుపేద అయిన లక్ష్మయ్య ఇంట్లో ఒకేసారి మంటలు లేవడంతో లక్ష్మయ్య అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి అందులో ఉన్న 20వేల నగదు తో పాటు నిత్యవసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాగా సంఘటన స్థలానికి తహసిల్దార్ ఆరిపోద్ది న్ చేరుకొని పరిస్థితిని పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి నుండి ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పారు. మండల గిరిదాబాద్ సంధాని పంచనామా చేసి తహసిల్దార్ కు సమర్పించారు. నిరుపేద అయిన కామెర లక్ష్మయ్య ను ఆదుకోవాలని పలువురు కోరుచున్నారు. అలాగే తహసిల్దార్ ఆరిపోద్దిన్ ఆధ్వర్యంలో గిద్ద వార్ సంధాని 10 కిలోల బియ్యాన్ని బాధితునికి అందజేశారు.

# అధికారంలోకి రాగానే..ప్రజల సొమ్మును ప్రజలకు అప్పగిద్దాం

**మొదటి పేజీ తరువాయి...** రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలో ప్రజలను హరిగోస పెట్టుకున్నయని విమర్శించారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి నిత్యవసర ధరలు చుక్కలు చూపిస్తున్నాయని ఆరోపనతో అధికారంలోకి వచ్చి, పదేళ్లలో దేశాన్ని దోచుకొని అదానీ, అంబానీలకు దారదత్తం చేసిందని విమర్శించారు. పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించడంతో పాటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తూ మహిళల మనసుల్లో ఆదిరాభిమానాలు చురగొందని పేర్కొన్నారు. ఇక ఆగస్టు 15లోపు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి ఇస్తామని కాంగ్రెస్ శ్రేణులు గల్ల ఎగరేసుకొని చెప్పాల్సింది గా సూచించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేరువు చేస్తున్న ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ఎదిగానని,నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవాన్ని మరింత పెంపొందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవుడి పేరు చెప్పి ఓట్ల అడిగే మూరు?లను దరిదాపులకు కూడా రానివ్వ వద్దని ఓటర్లకు సూచించారు. జిల్లా మంత్రిగా తనతోపాటు ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇన్చార్జిలు మాజీ ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ కలిసి రాజేందర్ రావుని ఎంపీగా గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆదేశానుసారం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి పొన్నంతో పాటు అభ్యర్థి రాజేంద్ర రావుకు ఆయా మండలాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక్కో గ్రామంలో అర కిలోమీటర్ మేర జనాలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,జడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్,నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, నాయకులు మాచమల్ల రమణయ్య,ఎనగందుల లక్ష్మణ్, దొబ్బల బిక్షపతి,గుంటి ఎల్లయ్య, ఖాతా తిరుపతి,మాచమల్ల కిషోర్, వంగ కనకయ్య,కార్యకర్తలు నాయకులు పలు గ్రామాల అధ్యక్షులు పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొత్తు ధర్మాన్ని పాటించని మంత్రి పొన్నం ప్రభాకర్

**-మంత్రి మాటలకు ఆచరణకు సంబంధం ఉండదు**

**-హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భం లేదు**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆందే స్వామి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 26 :** దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగంగా సిపిఐ పార్టీతో పొత్తు పెట్టుకున్నా విషయం దేశ ప్రజలందరికీ తెలిసినప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గం వచ్చేసరికి సిపిఐ పార్టీ ఓట్లు వేసుకోవడం మాత్రం వినియోగించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నేటికీ నియోజకవర్గంలోని ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భాలు లేవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి అన్నారు.శుక్రవారం లంబాడిపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టు పార్టీ ఓట్ల తోని గెలిచి అవసరం తీరాక తమ పార్టీ కార్యకర్తలనుగాని నాయకులనుగాని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విధానం ఓడ్డు ఎక్కదాకా ఓడ మల్లప్ప ఒడ్డు దిగానక బోడమల్లప్ప అనే సామెత లాగా రాష్ట్ర మంత్రి విధానముందని విమర్శించారు.అభివృద్ధి విషయంలో గాని కార్యకర్తల సమస్యల విషయంలో గాని ఇప్పటివరకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఎక్కడ కూడా తమ పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి చర్చించిన సందర్భం లేకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో దేశంలో ఇండియా కూటమిగా ఏర్పడి కేంద్రంలో అధికారంలో రావాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గ వచ్చేసరికి కమ్యూనిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను అగౌరవపరిచే విధంగా వ్యవహరించడం, తమకు ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలకు పట్ల సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేదో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవలంబించినట్లయితే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎలా గెలిచేవాడని విమర్శించారు. కేవలం కమ్యూనిస్టులు ఓట్ల తోటే ఎమ్మెల్యేగా గెలిచి నేడు మంత్రిగా చలామని అవుతున్న పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టుల విస్మరిస్తే ఎన్నికల్లోనైనా, ఇతర కార్యక్రమాలలోనైన తగిన గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయానికి, తమ పార్టీ నిర్ణయానికి తీసుకున్న ఆయా పార్టీల ఉమ్మడి నిర్ణయాలు కట్టుబడిన తమను పట్టించుకోకుండా నియంతల వ్యవహరిస్తున్న పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ నియోజకవర్గంలో తగిన బుద్ధి చెప్పడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తు చేస్తున్నామని అన్నారు.సిపిఐ మండలకార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడా శ్రీధర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేసి కయ్యాల పడొద్దు....బీజేపీకి ఓటేసి మోసపోవద్దు

**-పదేళ్ళలో ప్రధాని మోదీ ప్రజల నడ్డి విరిచి అంబానీ, ఆదానిలకు దోచిపెట్టారు**

**-అభివృద్ధి చెప్పలేకనే బండి సంజయ్ దేవుడి పేరు చెప్పి రాజకీయాలు**

**-గన్నేరువరం రోడ్డు షోలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పార్లమెంట్ లో కొట్లాడి కరీంనగర్ కు స్కిల్ డెవలప్ సెంటర్ తీసుకొస్థానని, కాంగ్రెస్‌కు ఓటేసి కయ్యలో పడొద్దని... బీజేపీ కి ఓటేసి మోసపోవద్దని కాంగ్రెస్, బీజేపీ మాయలో పడితే ప్రజల బ్రతుకులు ఆగమైతరని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.మానకొండూర్ నియోజకవర్గములోని గన్నేరువరం మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్లలో బండి సంజయ్ ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని...మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని...బండి సంజయ్ కి అభివృద్ధి చేయడం చేతగాక పూటకో మాట...రోజుకో వేషం వేస్తున్నాడని అన్నారు.బండి సంజయ్ అసమర్థత కారణంగానే కరీంనగర్‌కు వచ్చిన ట్రిబుల్ ఐటీ ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రతి ఏటా వచ్చే నిధులు బండి సంజయ్ తెచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలోనే మనోహరబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ తెచ్చాను, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందన్నారు. కరీంనగర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం 50 కోట్లతో నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కొండగట్టు ఆలయానికి 332 ఎకరాల ఫారెస్టు భూములను అప్పగించడం జరిగిందన్నారు.బండి సంజయ్ ఎప్పుడు మతం పేరు చెప్పి రాజకీయాలు చేస్తారని...బండిసంజయ్‌కి సోయి ఉంటే వేములవాడ, కొండగట్టు ఆలయా లకు ఒక్క రూపాయి కూడా నిధులు ఎందుకు తీసుకురాలేదని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క జిల్లా పరిషత్ మీటింగ్ కు పోలేదు....చేసిన అభివృద్ధి చెప్పలేకనే బండి సంజయ్ దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయిబాలకిషన్,టెస్కాబ్‌చైర్మన్ కొండూరి రవిందర్ రావు, బీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు జీవి. రామకృష్ణ రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, జడ్పీటీసి రవిందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు గంప వెంకన్న, వైస్ఎంపీపీ స్వప్న సుధాకర్,రెడ్డవేని తిరుపతి, గడ్డంనాగ రాజు, మాజీసర్పంచ్ లక్ష్మిలక్ష్మన్ పాల్గొన్నారు.

# గణితం అవగాహనతో సులభం

**-టీ బీసీ జేఏసీ రాష్ట్రఅధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**



**చురకలు విలేకరి జగిత్యాల ఏప్రిల్ 26 :** గణిత భోదనలో ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులు భోదకులు నేర్పించినప్పుడే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కాలేజీ సమావేశ మందిరంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వర్ధంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హరి ఆశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణిత భోదనలో నిష్ణాతులైన అధ్యాపకులను హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా కాలేజీ యాజమాన్యం సన్మానించారు. అనంతరం హరి ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ గణిత సమస్యలను సులభంగా చేసేందుకు నేతాజీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.గంగాధర్ రూపొందించిన భోదన పద్ధతులను అభినందించారు. ప్రస్తుత పోటీని తట్టు కోవడానికి కొత్త విధానాలను అన్వేషించి గణిత అధ్యాపకులు అమలు చేసినప్పుడే విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో నేతాజీ కాలేజీ కరెస్పాండెంట్ సింగం భాస్కర్,ప్రిన్సిపాల్ గంగాధర్,టీ బీసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, మహిళా జేఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పెన్షనర్స్అస్సోసియేషన్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు వెలుముల ప్రకాష్ ,సీనియర్ సిటీజేన్స్ జిల్లాకార్యదర్శిగౌరిశెట్టివిశ్వనాథం, అధ్యాపకులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీఅధ్యక్షుడు ధోనూరి భూమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ చలివేంద్రాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు




**చురకలు, ప్రతినిధి, కోరుట్ల, ఏప్రిల్,26 :** కోరుట్ల పట్టణంలోని షేక్ హుస్సేన్ అండ్ బ్రదర్స్ గ్యాస్ వెల్డింగ్ వారి సౌజన్యంతో ఎంఏ రహీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ చలివేంద్రాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ ప్రజలకు,బాటచారులకు, ప్రయాణికులకు మొబైల్ చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని ఫిల్టర్ నీళ్లను అందిస్తూ దాహం తీరుస్తున్న షేక్ హుస్సేన్ అండ్ బ్రదర్స్ అధినేత ఎం.ఏ రహీం ను అభినందించారు. ఈ సందర్భంగా ఎం.ఏ రహీం మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా మేము ఈ చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం వేసవి కాలంలో తప్పనిసరిగా ఏర్పాటు చేస్తున్నామని ఇదివరకు మట్టి కుండల ద్వారా త్రాగునీరు అందించే వారమని ప్రస్తుతం ప్రజల సౌకర్యం కొరకు ఆధునిక టెక్నాలజీతో మొబైల్ చలివేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఆటోమేటిక్ కూలింగ్ టెక్నాలజీని ఏర్పాటుచేసి చల్లని త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. అలాగే కోరుట్ల పట్టణంలో ఇస్తేమలకు, గణేష్ నిమజ్జనానికి, జాతరలకు, ప్రజల కొరకు ఈ మొబైల్ చలివేంద్రం ద్వారా ఉచితంగా త్రాగునీరుని అందిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం.ఏ నయీమ్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం,ముఫ్తీ ముజీబుర్ రహీమాన్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, ముబిన్, చిట్యాల లక్ష్మీనారాయణ, చిలువేరి విజయ్, తక్కూరి భాస్కర్, అబిద్, ఇల్యాస్,అన్వర్,షకీల్,సల్మాన్,సమీర్,ఫర్హాన్,బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీకి పలువురి రాజీనామా

**-పార్టీని వీడిన జగిత్యాల జిల్లా ఇంచార్జి మద్దెల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్ సింగ్ రాథోడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** జగిత్యాల జిల్లాలో బహుజన సమాజ్ పార్టీకి కీలక నేతలు రాజీనామా చేయడం అపార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. బహుజన సమాజ్ పార్టీకి ముఖ్యనేతలు ఇరువురు మద్దెల నారాయణ, దేవ్ సింగ్ రాథోడ్ లు రాజీనామా సమర్పించారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యకులు మంద ప్రభాకర్ కు రాజీనామా లేఖలను శుక్రవారం పంపించినట్లు జగిత్యాల జిల్లా బీఎస్పీ ఇంచార్జి మద్దెల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్ లు తెలిపారు. అనివార్య కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. మద్దెల నారాయణ జగిత్యాల జిల్లాలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి పాటుపడడమే కాకుండా జిల్లాలోని జగిత్యాల ,కోరుట్ల, ధర్మపురి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేశారు. మద్దెల నారాయణ నిస్వార్థంగా ప్రజాసేవా చేయాలనే లక్ష్యంతో మండల విద్యాధికారిగా పదవీ విరమణ చేసిన తర్వాత బీఎస్పీలో చేరి జిల్లాలో అన్ని తానై వ్యవహరించి పనిచేశారు. ఎంపీ ఎన్నికల సమయంలో రాజీనామా చేసిన నేతలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన జువ్వడి నర్సింగరావు





**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్ 26 :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ నాయకులు ఆడెపు మధు మ్యాకల నర్సయ్య షేర్ నర్సారెడ్డి గుర్రాల ప్రవీణ్ కరుణాకర్ చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయండి

**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారిరాములు కార్మిక వర్గానికి పిలుపు**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల,ఏప్రిల్,26 :** 138 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మిక వర్గ శ్రేణులు జిల్లాలో కార్మిక అడ్డాల వద్ద ఘనంగా అరుణ పతాకం ఎగురవేసి ఉత్సాహం జరపాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారిరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో కార్మికులతో మేడే ఉత్సవ గోడ పత్రికలు కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ (AITUC) 1920లో పురుడు పోసుకోని కార్మిక చట్టాల కోసం నిరంతరం పోరాటం చేసిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు ఫలితమే 8 గంటల పని దినమైనదని అన్నారు బ్రిటిష్ పరిపాలన నుండి దేశ స్వతంత్రం కోసం పోరాడిందన్నారు త్యాగాలు చేసి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించిన బిజెపి ప్రభుత్వ ను గద్దె దింపాలన్నారు 2024 పార్లమెంటు ఎన్నికలలో కార్మిక సంఘాలు ప్రజలను చైతన్యపరిచి ఇండియా కూటమిని గెలిపించాలని అన్నారు. అనేకసార్లు దేశవ్యాప్త సమ్మెలు చేసిన కార్మిక వర్గానికి మేలు జరిగింది లేదని ప్రధాన కార్మిక చట్టాలను పునరుద్దించాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కనీస వేతన చట్టాలు అమలు చేయాలని ఈఎస్ఐ పిఎఫ్ బీమా పెన్షన్ సౌకర్యంతో పాటు పేదలకు అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో హమాలీ మున్సిపల్ బీడీ వర్కర్స్ ,వంశీ, చాంద్ పాషా, గంగారం, రవి , శ్రీనివాస్ , సాయిలు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఎప్రిల్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ కి చెందిన నూతన వధూవరులు సురేష్ ప్రణీత ల రిసెప్షన్ వేడుకలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారిని ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో కలకాలం చిలుక గోరింకల్లా కలిసి ఉండాలని ఆశీర్వదించారు. దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ కి చెందిన దేశీ నాయక్ అంబి బాయ్ దంపతుల ద్వితీయ కుమారుడు సురేష్ ప్రణీత రిసెప్షన్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఇందూరి దేవయ్య పద్మ దంపతుల ఏకైక కుమారుడు సాయి లిఖిత నూతన వధూవరుల రిసెప్షన్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆడవి పదిరలో సారీ పంక్షన్ లో వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన పని లక్ష్మన్ లక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పని శివరాం కృష్ణ, దేవలక్ష్మి దంపతుల ఏకైక కూతురు భువన రాణీ సారీ పంక్షన్ వేడుకల్లో గురువారం ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య, ఎల్లారెడ్డిపేట , వీర్నపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, భూత శ్రీ నివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, ఏ రవి, దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ నాయక్ , శివరాం సింగ్ నాయక్ , ప్రసాద్ నాయక్ , లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమౌళి జోగుల కాంతయ్య , తుడుం రవీందర్ , సుతారి దేవరాజు బంజర దేవరాజు , లకావత్ రాముల నాయక్, బొంగు తిరుపతి , భూక్య రమేష్ భూక్య సంగ్ తదితరులు పాల్గొని భువన రాణి ని ఆశీర్వదించారు.

## పోగొట్టుకున్న పర్స్ అప్పగింత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 26 :** జగిత్యాల ఉమెన్స్ డిగ్రీ కాలేజి దగ్గర బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఒక యువతి పర్సు పొగొట్టుకొనగా, అక్కడే ఉన్న జీయో కంపెనీలో పని చేసే బుగ్గారం మండలం సిరికొండ గ్రామనికి చెందిన కట్ట మారుతి కి దొరుకగా వెంటనే పొలిస్ కానిస్టేబుల్ విట్ట సంతోష్ కు సమాచారం అందించాడు. వారి సూచనల మేరకు జగిత్యాల టౌన్ సి.ఐ వెఌగొౕపాల్ కు అందచేయగా, పర్సు తెరిచి చూడగా రూ. 31000 రూ.లు, ఆదర్, పాన్ కార్డు, ఎ.టి.యం కార్డులు ఉండగా వారి పేరు గంజి సంజన బుగ్గరం గ్రామనికి చెందిన వారిదిగా గుర్తించి వెంటనె ఆమెను పిలిపించి సి.ఐ వెఌగొౕపాల్ సమక్షంలో కట్ట మారుతి అందజేశారు.ఈ సందర్భంగా సి.ఐ వేణుగోపాల్ తో పాటు పొలిస్ సిబ్బంది కట్ట మారుతి నిజాయితీని అభినందించారు.

## బీహార్ కూలీల వసతి గృహాలను తనిఖీ చేసిన పోలీస్ సిబ్బంది



**చురకలు విలేకరి శంకరపట్నం ఏప్రిల్ 26 :** శంకరపట్నం మండల కేంద్రంలో సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు కావేరి సీడ్స్ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న బీహార్ కూలీల వసతి గృహాలను హుజురాబాద్ సిఐ పులి వెంకట్,కేశవపట్నం ఎస్సై లక్ష్మారెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వలస కూలీలు రాకపోకలు సాగిస్తుండడంతో వసతిగృహాలపై తనిఖీలు నిర్వహించినట్లు సిఐ తెలిపారు.బీహార్ కూలీల ఆధార్ కార్డులు నమోదు చేసుకున్నారు. అనంతరం ఆముదాలపల్లి ఎక్స్ రోడ్ వద్ద పలు వాహనాలను తనిఖీలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవాలని హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ మరియు మల్యాల నరేష్ మల్యాల విజయ్ గౌడ్లు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన తోటపల్లి భూమయ్య నాలుకకు క్యాన్సర్ వచ్చి నాలుకను కట్ చేశారు. ప్రస్తుతం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని భూమయ్య ఇద్దరు ఆడపిల్లల పెళ్లి చేసి ఉన్న ఇల్లు సైతం అమ్ముకున్నాడు. మండల కేంద్రంలో ఇస్త్రీ షాపు నడుపుకొని జీవన సాగిస్తుండగా మాయదారి రోగం వచ్చి ఆస్పత్రిలో చేరాడు. ఆయన పరిస్థితి చూసి ఆదుకోవాలని ఆయన కుటుంబ సభ్యులు కోరుతున్నారు. రెండు లక్షలకు పైచిలుకు ఖర్చు వస్తుందని దాతలు ముందుకు వచ్చి ఫోన్ పే లేక గూగుల్ పే 9866394575 మల్యాల విజయ్ గౌడ్ పంపించాలని కోరారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని ధర్మపురి అరవింద్

**-కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 26 :** నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ యేనాడు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిజామాబాద్ ఎంపీ విఫలమయ్యాడని, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరణిస్తే కనీసం కుటుంబ సభ్యులను పరామర్శించలేరని రాబోయే నిజామాబాద్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని ఆశీర్వదించి ప్రజలు భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, నాయకులు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి, రాజోజు సదానంద చారి, మర్రిపల్లి మల్లయ్య, బండారి రమేష్, అశోక్ రెడ్డి, నర్సారెడ్డి, ప్రతాప్, తదితరులు, పాల్గొన్నారు.

# విశాల సహకార సంఘ అధ్యక్షుడిగా తిరుపతి రెడ్డి





**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 26 :** మెట్‌పల్లి విశాల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా కొమిరెడ్డి తిరుపతి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం విశాల సహకార సంఘ భవనంలో డిసీఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక సమావేశంలో పది మంది డైరెక్టర్లు హాజరు కాగా ఏకగ్రీవంగా 9 మంది డైరెక్టర్లు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి గారికి మద్దతు తెలపడంతో నూతన అధ్యక్షు డిగా కొమిరెడ్డి తిరుపతి రెడ్డ ఎన్నికైనట్టు డిసిఓ సత్యనారాయణ ప్రకటించారు. అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజ కవర్గ నర్సింగారావు నూతన అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంల సహకారంతో అధ్యక్ష బాధ్యతలు చేపట్టానని వారి సహకారంతో పాలక మండలి అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఓ సత్యనారాయణ, సీనియర్ ఇన్స్ట్రక్టర్ నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సులుకంటి సంజీవరెడ్డి ,డైరెక్టర్స్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, గాజా రాజారెడ్డి, చర్లపల్లి హనుమన్న గౌడ్, శ్రీనివాస్, రాములు, ప్రమీల, సరోజా, గోరువంతుల మారుతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే వినోద్కుమార్‌నే ఎంపిగా గెలిపించాలి

**-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మూడవ స్థానమే**
**-బండి సంజయ్ చేసిందేమి లేదు**
**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 26:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వినోద్ కుమార్నే ఎంపిగా గెలిపించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు మూడవ స్థానమేనని, బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిందేమి లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం మల్యాల మండలంలోని మద్దుట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిశారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ గత పదేళ్లలో మాజీసీఎం కేసిఆర్అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు.2014 నుండి 2019 వరకు కరీంనగర్ ఎంపిగా వినోదక్కు మార్ పార్లమెంట్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి అనేక సార్లు ప్రశ్నించారన్నారు.గత ఐదేళ్లలో ఎంపి బండి సంజయ్ కరీంనగర్కు చేసిందేమి లేదని, కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో మూడవ స్థానం వస్తుందని, కాంగ్రెస్, బిజెపిలకు ఓటు వేయవద్దని, నిత్యం ప్రజల పక్షాన నిలిచే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపెల్లి వినోదక్కుమార్కు ఓటేసి కరీంనగర్ ఎంపిగా గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మద్దుట్ల పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రావు, బిఆర్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ పై వాణిజ్య వ్యాపారులు వస్తువులను పెట్టుకో రాదు

**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్ 26 :** కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారిపై ఇరువైపులా ఫుట్పాత్ల మీద వాణిజ్య వ్యాపార షాప్ ల వారు వస్తువులను పెట్టుకో రాదని పాదచరులకు సౌకర్యార్థం మున్సిపల్ నిధులతో ఫుట్ పాత్ నిర్మాణం జరిగిందని, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్మాణంలో కొందరు వాణిజ్య సముదాయ యజమానులు అక్రమంగా అక్రమించుకొని వ్యాపారానికి సంబంధించిన వస్తువులు పెట్టుకుంటున్నారని దాంతో పాదాచారులకు నడిచేందుకు వీలు లేకుండా పోయిందన్నారు.. అలాగే కొందరు పర్మినెంట్ గా మెట్లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కావున జాతీయ రహదారి పై ఉన్న వ్యాపార సముదాయాలు యజమానులు అలాంటి వస్తువుల తోపాటు మెట్లను వెంటనే తొలగించాలని, లేనిచో మున్సిపల్ అధికారులు తొలగించి, జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

# గడప గడపకు ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**-ముఖ్య కార్యకర్తలతో మీటింగ్**
**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఎప్రిల్ 26 :** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతం చేయాలని ఓటర్లతో నేరుగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని ముఖ్య కార్యకర్తలకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యపిలుపునిచ్చారు.ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల మీటింగ్లో మాట్లాడుతూ 6 గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మన ప్రాంతానికి బండి సంజయ్ ఎంపీగా గెలిచి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని అదేవిధంగా మనుగడ లేని బి ఆర్ ఎస్ పార్టీ కి ఓటు వేస్తే నిరుపయోగమే అని ఓటర్లకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను గెలిపించాలని ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. ఈనెల 30న కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరుగు తుందని.శాసనసభ ఎన్నికలలో ఏ విధంగా అయితే ప్రచారం చేశారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికలకు ప్రచారాన్ని నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు, చెన్ని బాబు, గుడ్ల శ్రీను,నాయకులు పందిర్ల లింగం గౌడ్, బండారి బాల్ రెడ్డి,మేడిపల్లి దేవానందం, గుండాడి రామ్ రెడ్డి, మహేందర్, మేడిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడిపల్లి దేవానందంకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్ల పేట తాజా మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం కు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను ఘనంగా శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు.పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య , పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , మండల పార్టీ ఉపాధ్యక్షులు పందిళ్ళ లింగం గౌడ్, వంగ గిరిధర్ రెడ్డి , మేడి పెల్లి దేవానందం , పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మండల యూత్ అధ్యక్షులు బానోతు రాజు నాయక్ , గుండాడి రాంరెడ్డి, అన వేణి రవి , నాయకులు బండారి బాల్ రెడ్డి , గంట ఆంజనేయులు గౌడ్ , వివిధ గ్రామశాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొని పలువురు అభినందనలు తెలిపారు,

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 30 లక్షల ఉద్యోగాలు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి ఏప్రిల్ 26 :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 30 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం పెద్దపల్లి నియోజకవర్గంలో అన్ని ఎలిగేడు సుల్తానాబాద్ మండలాల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువతకు 30 లక్షల ఉద్యోగలు భర్తీఉపాధి హామీ కూలీలకు రోజుకు ?400 రూపాయలకు పెంపు చేయడం జరుగుతుందని అన్నారు. సుల్తానాబాద్ మండలం, ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ మరియు ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ మరియు నారాయణపల్లి (కట్టకిందపల్లి) గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఐతరాజ్ పల్లి శ్రీ. రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం గ్రామాలల్లో ఉన్న ప్రజలను, ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేయాలని పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి వంశీకృష్ణకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూకాక వెంకటస్వామి గ%శ్రీ% మనవడు, వివేక్ కుమారుడు, గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గా మీ ముందుకు వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వారికి భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కొరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని అ రోజు ప్రచారంలో చెప్పడం జరిగింది. చెప్పిన విధంగా అమలు చేస్తున్నాం అన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంలో కాంగ్రెస్ పార్టీ, మీ విజ్ఞన్న ఎమ్మెల్యేగా గెలుపొందిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారంటీలలో భాగంగా 5 గ్యారంటీలను అమలు చేయడం జరిగింది ఆయన పేర్కొన్నారు.ఎన్నికలు కోడ్ తరువాత మరో గ్యారంటీ అయినా ? 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుంది అన్నారు.సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగింది అని స్పష్టం చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు ? 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుందన్నారు.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. బీజేపీ, బి.ఆర్.ఎస్ ప్రభుత్వాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేసారో చెప్పాలని కోరారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో వడ్లు కటింగ్ చేసి రైతులను మోసం చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వనీది అని విమర్శించారు.పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయనా గడ్డం వంశీకృష్ణ కి మీ అమూల్యమైన ఓటు వేసి పెద్దపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు, చిలుక సతీష్ , సాయిరి మహేందర్, దన్నాయక దామోదర రావు, పన్నాల రాములు, వెంకటేశ్వర్, సామ రాజేశ్వర్ రెడ్డి, అర్షనపల్లి వెంకటేశ్వర రావు, కోరుకంటి వెంకటేశ్వర రావు, సుధాకర్ రెడ్డి, తిరుపతి గౌడ్, కొరుకంటి సంపత్ రావు, పోచంపల్లి రాజు, దాసరి సతీష్, భక్కయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్





**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 26 :** హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కూతురు బూర శివాని ఆరోగ్య సమస్యలతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా స్థానిక నాయకులు సమాచారం తెలపగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 2,10,000 రెండు లక్షల పది వేల రూపాయలు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మంజూరు చేయించారు.ఈసందర్భంగా ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి శివాని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మానవత దృక్పధం తో వెంటనే స్పందించి ఎల్ ఓ సీ మంజూరు ఇప్పించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఓటు హక్కు మన జన్మ హక్కు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్26 :** ఓటు హక్కు మన జన్మహక్కని సాంస్కృతిక కళామండలి పెద్దపల్లి కళాకారులు పాటల రూపంలో వివరించారు ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది . ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు జనగామ రాజనర్సుఈదునూరి పద్మ కోంౘ్ర వెంకన్న గౌడ్ బుర్ర శంకర్ గౌడ్ సలెంద్ర రాజన్న దీకొండ శ్రావణ్ జిన్న రమ కన్నూరి రేణుక అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదల పొట్ట కొట్టి ఉద్యోగాలు పీకిన ఘనత బి.ఆర్.ఎస్.దే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్26 :** పేదల పొట్ట కొట్టి వికలాంగుల సైతం ఉద్యోగాలు ఊడబీకిన ఘనత బీఆర్ఎస్ నాయకులకే దక్కుతుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ మాజీ కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్ ఆరోపించారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్న సమయంలో పేదవారికి వికలాంగులకు న్యాయం జరిగేలా ఉద్యోగాలు ఇప్పించారని అన్నారు. అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగాలు పెట్టించి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. బీదల వికలాంగుల శాపన తగిలిందని అన్నారు . ఈ కార్యక్రమంలో పన్నూర్ ఎంపీటీసీ చిందం మహేష్,మంథని అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, మారుకొండ సంతోష్ బుద్ధార్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు సిపిఐ పూర్తి స్థాయిలో మద్దతు

**-సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి ఏప్రిల్ 26 :** పెద్దపల్లి పార్ల మెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణకు సిపిఐ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. శు క్రవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపిం చేందుకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తు న్నదని ఆ పార్టీ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయరమ ణారావు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెం కటస్వామిలతో కలిసి మాట్లా డారు. కాకా వెంకటస్వామి కుటుంబం పెద్దపల్లి ప్రజలకు 40 ఏండ్లుగా సేవలు అంది స్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ ప్రజాస్వామ్యన్నీ ఖూనీ చేస్తోందని మండ పడ్డారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు మోడీ యత్నిస్తున్నా డన్నారు. కెసిఆర్ పాలనలో నియంత్రు త్వం కొనసాగిం దన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈ శ్వర్‌మంత్రిగా ఉండి ఏమి చేయలేద న్నారు. ఎంపీగా గెలిచి ఏవి సాధిస్తారని అన్నారు.వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాం తాన్ని అభివృద్ధి చే స్తాడన్నారు. అలాగే పారిశ్రామిక జిల్లాగా పెద్దపల్లి ని మార్చే సత్తా గడ్డం కుటుంబ సభ్యులకి ఉందని వెంకటరెడ్డి అన్నారు.

**ఈశ్వర్ ఒరగబెట్టింది ఏమి లేదు...**

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడు తూ మంత్రిగా కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంతానికి చేసిందేమి త్వర గా పెట్టింది ఏమి లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకరికొకరు సహకరిం చుకుంటున్నాయన్నారు.రానున్న ఎన్నిక ల్లో కూడా సీపీఐ దాని అనుబంధ సం ఘాలు వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

# విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

**-పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రెడ్డి కమలాకర్ రావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 26 :** విధి నిర్వహణలో మనం చేసిన మంచి పను లే గుర్తింపునిస్తాయని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కోరుట్ల లో పనిచేస్తున్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దండే గంగాధర్ పదవి విరమణ అభినందన సభలో జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి, బోయిని పేల్లి ఆనందరావు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దండ గంగాధర్ ని ఘనంగా సన్మానించారు. గంగాధర్ సేవలను కొనియాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 398 వేతనంతో నియామకమైన ఉపాధ్యాయుల సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుంది ని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరు మోహన్ రెడ్డి వెంకటేశ్వర గౌడ్ కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు అబ్దుల్ వాజిద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవియన్ రాజు రవికుమార్ మహేష్ దుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శులు సురేందర్ గోవర్ధన్ ప్రసాద్ వీరబత్తిని రాజగోపాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి రాజశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ భూపాల్ రావు మండల బాధ్యులు వేణుగోపాలరావు శ్రీనివాస్ రత్నాకర్ రావు రాజేందర్ రెడ్డి శంకరయ్య గోవర్ధన్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ నర్సింగరావు సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ రామచంద్ర స్వామీ ప్రతిష్ఠాపన

**-విగ్రహాలదాత , అన్నప్రసాద దాత డాక్టర్ పబ్బ కైలాస్ కుటుంబ సభ్యులను ఆత్మీయ సన్మానం చేసిన గ్రామస్తులు**

**-ప్రతిష్ట మహోత్సవం లో కొండూరి గాంధీ-రమాదేవి కొండూరి రవీందర్ రావు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఎప్రిల్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ రామ చంద్ర స్వామి నూతన ఆలయ విగ్రహా ప్రతిష్టా మహోత్సవం కన్నుల పండువగా శు క్రవారం జరిగింది.ఉదయం 7 గంటల కు సుప్రభాతం మూర్తి కుంభ ఆరాధన శాంతి పాఠం వేద విన్నపాలు నిత్య హోమం మూల మంత్ర హవనములు రాయచీత హోమము ద్వారా తోరణ బలి మహా పూర్ణహుతి ఉదయం 10:44 గంటలకు శ్రీ సీత లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ రామచంద్రస్వామి దివ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మహా కుంభ సంప్రోక్షణ ప్రథమ ఆరాధన దిష్టికుంభం ప్రథమ దర్శనం శాంతి కళ్యాణం ఆశీర్వచనం రిత్విక్ సన్మానం శ్రీమాన్ గోవర్ధనం భట్టా చార్యుల అధ్వర్యంలో గ్రామ పురోహితులు బుగ్గ ఆంజనేయ శర్మ, బుగ్గ వాసు శర్మ లు కన్నుల పండువగా నిర్వహించారు.ఈ ప్రతిష్ట మహోత్సవాల్లో గజ సింగవరం మాజీ సర్పంచ్ కొండూరి గాంధీ – రమాదేవి దంపతులతో పాటు టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు,పున ప్రతిష్ట లో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణం, నవగ్రహాల పూజ, హోమం కాల్చుట, ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం జరిగింది.విగ్రహాలదాత , అన్నప్రసాద దాత తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కరీంనగర్ డాక్టర్ పబ్బ కైలాస్ కుటుం బ సభ్యులను తిమ్మాపూర్ గ్రామస్తులు ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుధీర్ రావు, కిషన్ రావు, తాజా మాజీ సర్పంచ్ పడిగెల రవి, మాజీ సర్పంచ్ హనుమంతరావు, వెంకట్రావు,తిరుపతిరావు, నారాయణ గౌడ్ ,అందె సుభాష్ , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ,జెడ్పిటిసి లక్ష్మణరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి దేవానందం నాయకులు బండారి బాల్ రెడ్డి , ఏ రవి , ఎంపీటీసీ సభ్యులు వరద బాబు, దేవేందర్ , రాజయ్య, భీమయ్య , సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన చీటూరి అశోక్

**-వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశించి భంగపడ్డ చీటూరి**

**-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగ్గారెడ్డి**



**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఏప్రిల్ 26 :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చీటూరి అశోక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రోజున హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశించి చీటూరి భంగపడ్డారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సారథ్యంలో అశోక్ తో పాటు ఆయన అనుచరులు కూడా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా చీటూరి అశోక్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ తనను మోసం చేసిందన్నారు. నోటిఫికేషన్కు ముందు వరకు తనకే వరంగల్ పార్లమెంట్ సీటు ఇస్తామని బీజేపీ నేతలు నమ్మ బలికారన్నారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేగా ప్రజల చేతిలో దారుణంగా ఓటమి పాలయిన ఆరూరి రమేశ్కు టికెట్ కెటాయించారన్నారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను కూడా పార్టీ నేతలు పట్టించుకోక పోవడం చాలా ఆవేదనకు గురి చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన పాలనా దక్షతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని చీటూరి అశోక్ అన్నారు.

## ఓట్లు వస్తనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకస్తానయ్

**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,ఏప్రిల్ 26 :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట, నాగారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకువాయిదాలు వేస్తారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసి కొట్లాటలు పెట్టిస్తున్నారని, ఇటీవలి కాలంలో అనేక సంఘటలు ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలు, వాళ్ల భర్తలు కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. మనస్సున్న మారాజు కొప్పుల ఈశ్వర్‌కు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ నాయకులు రాచకొండ రవి, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మేకల సంపత్ యాదవ్, బాద్రపు మల్లేష్, కొట్టె భూమయ్య, కొయ్యడ రవి, చిందం తిరుపతి, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఆకుల గట్టయ్య, నీలం శ్రీనివాస్, ఎద్దు రాజయ్య, నడిగొట్టు సంపత్,పెండ్లినారాయణ,బొమ్మగానిఅనిల్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# బండి సంజయ్ గుడికి నిధులు తెచ్చాడా...

**-మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చాడా**
**-6 గ్యారంటీల అమలు.. తులం బంగారం హామీ ఏమాయే..?**
**-కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**
**-కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి మార్నింగ్ వాక్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** దేశంలో బీజేపీ పార్టీ మత రాజకీయాలు చేస్తూ ప్రజల మనోభావాల తో ఆడుకుంటుందని పదేళ్ళలో చేసిన అభివృద్ధి చెప్పలేకనే బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్ల రాజకీయం చేస్తుందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే లిగంగుల కమలాకర్‌లితో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు ఐదు కొత్తల పని చేయలేదని...ఎప్పుడు మతరాజకీయాలు చేస్తూ...దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునే బండి సంజయ్ వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న గుడికి ఒక్క పైసా అయినా తెచ్చాడా అని ప్రశ్నిం చారు.బండి సంజయ్ కి చిత్తశుద్ధి ఉంటే ఒక్క గుడి ఎందుకు తేలేదు....ఒక్క నవోదయ పాఠశాల...స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఎందుకు తీసుకురాలేదని అన్నారు.బండి సంజయ్ అసమర్థత తో కరీంనగర్ కు రావాల్సిన ట్రిబుల్ ఐటీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందన్నారు.ఇక ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ళలో ఏం ఎలగబెట్టలేదని. ..చేసిందేమీ లేదు కాబట్టి ప్రజలను గారడీ చేసేందుకు మోడీ మళ్లీ సిద్ధ మయ్యారని...స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ప్రజలకు 15 లక్షలు ఇస్తామంటిరి...ఏడాదికి 2కోట్ల ఉద్యోగా లు... ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తా మంటిరి ఏమైందని అన్నారు. బీజేపీ ప్రజల ఆదాయం రెట్టింపు చేయలేదని ప్రజల నడ్డి విరిచే విధంగా పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి...ప్రజల ఖర్చులను పెంచిందని దుయ్యబట్టారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఒక్క సారి ఆలో చించి ఓటు వేయాలని....2014 నుంచి 2019 వరకు నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ, కొత్తపల్లి-మనోహర బాద్ కు రైల్వే లైన్ తెచ్చానని అన్నారు. టీటీడీ నుంచి 25 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 25 కోట్లు తీసుకువచ్చి కరీంనగర్ లో పదెకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.నిత్యం ప్రజల్లోనే ఉంటూ ..ప్రజలకు అండగా నిలుస్తున్నా నని ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు న్నావుతానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిం దని...కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గా డమ్మీ అభ్యర్థి ని నిలిపి కాంగ్రెస్, బీజేపీ ఒక్కట య్యాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని...డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని...కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గమనించారని..పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పబోతున్నరని పేర్కొన్నారు.ప్రజలకు మార్పు చూపిస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని...వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని నూట యాభై రోజులు అయినా అమలు కాలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, అయిలేందర్ యాదవ్, నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీని వాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవినాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్, గూడెల్లి రాజ్ కుమార్, అంజియాదవ్, దూలం సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్

**-కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్ పక్కాగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండనైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా నిర్వహించారు. ఈ ప్రక్రియను కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షించారు. సాఫ్ట్వేర్ పనితీరు.. పోలింగ్ సిబ్బంది అలాట్మెంట్ వివరాలను టెక్నికల్ మేనేజర్ ను పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందిని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారు.. అని వివరంగా తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సెకండ్ రాండనైజేషన్ ద్వారా అలాట్ చేశామని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీఓ లను మొత్తం 5066 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అలాట్ చేశామని చెప్పారు. వీరికి ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధ్యత యుతంగా అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, సీపీఓ కొమురయ్య, డీఐఓ శివరాములుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# లంక శేఖర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేసిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్

**-కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 03 కి చెందిన లంక శేఖర్ (52) పై శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీట్ ఓపెన్ చేశామని ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగచేస్తూ ప్రజల శాంతికి భంగం కలిగించడమే కాకుండా, బెదిరింపులకు గురిచేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ప్రతిపాదన మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ అనుమతించగా రౌడీ షీట్ ఓపెన్ చేసి అతని కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇప్పటి వరకు నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డల పెళ్లికి సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కంది సారయ్య నాగమణి కూతురు హర్షిత వివాహం మరియు ఇరుగురాళ్ల రాజేశ్వర్ శంకర్ గార్ల కూతురు లక్ష్మి వివాహం వేర్వేరుగా ఈరోజు కల్వచర్లలో జరుగుతుండగా వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెలుమూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి లైన్స్ క్లబ్ మెంబర్ తో మాట్లాడి వారి సహకారంతో ఇద్దరికీ 5500 మరియు పట్టుచీర వేరువేరుగా అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు లైన్స్ క్లబ్ సెంటినరీకాలనీ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడు సహాయం చేయడంలో ముందుంటుందని తెలుపుతూ దాతలు స్పందించినట్లయితే మరింత మందికి సహాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ దాతలు ఎవరైనా ఉన్నట్లయితే లైన్స్ క్లబ్ ని సంప్రదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అలాగే విషయం చెప్పగానే ఆడబిడ్డల పెండ్లికి సాయం చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 2పట్టు చీరలు మరియు గంట వెంకటరమణారెడ్డి 2000, రమ్య శ్రీధర్ రెడ్డి 2000 ,మెలుమూరి శ్రీనివాస్ 1000,పున్నం మధుకర్ రెడ్డి1000, అబ్బ కేశవరెడ్డి 1000, సురేష్ బాబు 1000, సత్య రెడ్డి 1000, దొడ్ల శ్రీనివాస్ 1000 ,కాటం సత్యం 500, సత్యనారాయణ టీచర్ 500 లకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లెన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్యమారుతి యాదవ్,దొడ్ల శ్రీనివాస్,తీగల శ్రీధర్, దొంతుల సురేష్,కంది సతీష్, కంది రమేష్, దొడ్డిపాటి సారయ్య,ఇరుగురాల సంతోష్ లు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణ మందు పంపిణి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఏ ఫ్రిల్ 26 :** లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు ఉచిత హెూమియో మందు పంపిణీ శుక్రవారం పంపిణీ చేశారు. కమాన్ పూర్ లో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణకు హెూమియో మందు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ హెూమియో మందును గోదావరిఖని లోని రమేష్ బాబు హెూమియో డాక్టర్ సౌజన్యంతో అందించడం జరుగుతుంది .వడ దెబ్బ తగలకుండా నివారణ లాగా ఇప్పుడు ఒకసారి వేసుకున్నట్లయితే నెల రోజుల వరకు రక్షింపబడతారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి లింగమూర్తి , మాజీ వార్డ్ మెంబర్ గసికంటి అజయ్ పాల్గొన్నారు వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్ పాల్గొని అభినందించారు అభినందించారు.

## వివాహ శుభకార్యాలలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 26.** రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పలు వివాహ వేడుకల్లో శుక్రవారం పాల్గొన్నారు. సుందిల్లా శ్రీ లక్ష్మి నరసింహ దేవాలయం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు యుగంధర్ వివాహ వేడుకల్లో ఎన్టిపిసి ఇల్లందు క్లబ్ లో ఆసరా వివాహ వేడుకల్లో అలాగే బసంత్ నగర్ జిఎం గార్డెన్ లో ముని మంద వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. హాయ్ రా మెంట కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఎన్‌సీ అంటే.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్

◆బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్
◆బీజేపీ అంటే భారతీయ ఆత్మ
బీజేపీ వ్యవస్థాపకులు వాజ్ పేయి, అద్వానీ
◆దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నది మోదీ ప్రభుత్వమే
◆అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి
◆మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్ హాట్ కామెంట్స్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్ సీ అంటే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వెంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. "బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని.... పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుంది?"అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయినా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని హెచ్చరించారు.. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంచార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే... దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. ఈరోజు మధ్యాహ్నం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానుకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు బండి సంజయ్ తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ , సోమిడి వేణు ప్రసాద్ , రాపాక ప్రవీణ్ లతో పాటు బిజెపి నాయకులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, బొంతల కళ్యాణ్ చంద్ర, కటకం లోకేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత సమ్మేళనంలో బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...57 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడూ దళితుల అభ్యున్నతికి పనిచేయలేదు. అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన పార్టీ బీజేపీ. పార్లమెంట్ లో దళితుల హక్కులపై మాట్లాడుతున్న అంబేద్కర్ ను అడ్డుకున్న వ్యక్తి జవహార్ లాల్ నెహ్రూ. రాజీనామా చేసి బయటకు వచ్చి పోటీ చేస్తే అనేక కుట్రలు చేసి అంబేద్కర్ ను ఓడించి దారుణంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ మరణిస్తే ఆయన పార్థివ దేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయి తరలించి అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఎన్నికలప్పుడే తప్ప ఏనాడూ దళితులను పట్టించుకోని మోసపూరిత పార్టీ కాంగ్రెస్. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారు. మాట ఇస్తే తల నరుక్కుంటానే తప్ప మాట తప్పనన్న కేసీఆర్ ఎన్నడైనా మాట మీద నిలబడ్డారా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకుని చివరకు అభివృద్ధి పేరుతో దళితుల భూమినే గుంజుకున్న చోర్ కేసీఆర్. అంబేద్కర్ జయంతి, వర్థంతి కార్యక్రమాలకు కూడా హాజరుకాని అహంకారి కేసీఆర్. ఆనాడు కనీసం దళిత సంఘాలు కేసీఆర్ ను నిలదీయకపోవడం బాధాకరం.

**ఎస్. కుమార్ మాట్లాడుతూ...**

అంబేద్కర్ సిద్ధాంతాలను బీజేపీ మినహా ఇతర పార్టీలేవీ అమలు చేయడం లేదు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలన్నీ దళితులను ఓటు బ్యాంకుగానే చూశాయి. ఇది గమనించిన అంబేద్కర్ కాంగ్రెస్ ను విబేధించి జన సంఘ్ తో కలిసి పార్లమెంట్ లో దళిత హక్కుల అమలు కోసం నిరంతరం క్రుషి చేశాయి. నిరంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీసహా అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం తపించే నేత బండి సంజయ్. కిందిస్థాయి నుండి ఉన్నతస్థాయికి ఎదిగిన బండి సంజయ్ అట్టడుగువర్గాలకు అండగా కొనసాగుతూనే ఉన్నారు. దళితులను ఇసుక లారీలపై తొక్కించి చంపాలని చూస్తే ఎదురించి పోరాడిన నాయకుడు బండి సంజయ్. మోదీ హయాంలో ఎస్సీలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నయ్. ఎస్సీ రిజర్వేషన్లను తగ్గించే ప్రసక్తే లేదు.. మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి తీరుతాం.. కమలం పువ్వుపై ఓటేసి మోదీని బలపర్చండి. బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించండని కోరారు.

# కాంగ్రెస్, బిజెపిపార్టీలకు కరీంనగర్‌లో ఓటేసే పరిస్థితి లేదు



◆పార్లమెంటు ఎన్నికల్లో వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి
◆మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీమంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు.నేడు శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడు తూ కరీంనగర్ నియోజకవర్గంలో తనను 20 సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని.. ఒకసారి కౌన్సిలర్ గా ఒకసారి కార్పొరేటర్ గా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని.. ప్రతి ఎన్నికలోను నాయకులు కార్యకర్తలు తనకు అండగా నిలిచారని. గుర్తు చేశారు... పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలని...ఈ పార్లమెంటు ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని అని అన్నారు...వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా తాను ఎంపీగా వినోద్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు . ఎమ్మెల్యే, ఎంపీ ఒకే పార్టీ వారైతే అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని అన్నారు.. కరీంనగర్ లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు ఓటేసే పరిస్థితి లేదని అన్నారు.. ప్రతి కార్యకర్త గ్రామాల్లో గడపగడపకు వెళ్లి 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన గురించి వివరించాలని అన్నారు.. బిజెపి పార్టీ దేవుని పేరు చెప్పి ఓట్లు దండుకునుడు తప్ప.. నియోజకవర్గంలో పావు కిలో మీటర్ కూడా రోడ్డు వేయలేదని ఎద్దేవా చేశారు.నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూశామని.. ఆచరణ సాధ్యం గాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశా రని అన్నారు.. గ్రామాల్లో రైతులు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ఎంపీపీలు తిప్పర్తి లక్ష్మయ్య పిల్లి శ్రీలత- మహేష్ ' తోట తిరుపతి కరీంనగర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి కాసారపు శ్రీనివాస్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి మధుకో ఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదు

◆మూడు పార్టీల అభ్యర్థులను బేరీజు వేసి ఓటేయండి
◆కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు బండి సంజయ్ పిలుపు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఆయా పార్టీల కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియదని, అలాంటి అభ్యర్థికి ఎవరు ఓటేస్తారని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణీ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఉదయం మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం జంగపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గీకురు లత ఆధ్వర్యంలో పలువురు యువకులు బండి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో గీకురు అంజయ్య, బొజ్జ రవీందర్ , జిర్ర ఆంజనేయులు, బొజ్జ రవి, బొజ్జ రవి, బొజ్జ మహేందర్, శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్, చొక్కాల అమర్, చొక్కాల అనిల్, కోతి అనిల్, కోతి ఆంజనేయులు, రేవోజు లక్ష్మీనారాయణ తదితరులున్నారు. అనంతరం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలానికి చెందిన యూత్ అసోసియేషన్ నాయకులు అరుణ్, అశోక్, అంజి, అజయ్, దినేశ్, మహేశ్ సహా 20 మందికిపైగా యువకులు బీజేపీలో చేరారు. అట్లాగే కుమ్మరి సంఘానికి చెందిన రాజయ్య, రాజేశం, లింగయ్య, హనుమంతు, లచ్చయ్య, ధర్మయ్యసహా 25 మంది నాయకులతోపాటు కురుమ సంఘానికి చెందిన ఈ.రాజు, పెద్ద రాజమల్లు, చిన రాజమల్లు, మనోజ్, లచ్చయ్య, రాజయ్యసహా 20 మంది నాయకులు ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.అట్లాగే మధ్యాహ్నం మానుకొండురు వెళ్లిన బండి సంజయ్ సమక్షంలో మానకొండురు నియోజకవర్గంలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, కనకం రమేశ్ తోపాటు మానకొండూరుకు చెందిన ఎస్.కుమార్, బి.రమేశ్, జనార్దన్, రోహిత్, సిద్దు సహా పలువురు బండి సంజయ్ సమక్షంల బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను బేరీజు వేసి ఓటేయాలని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

# భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 26 :** ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను తాగుడుకు బానిసై ఆమెను రోకలిబండతో కొట్టి హత్య చేసిన నేరంలో నిందితుడు భర్తకు జీవిత ఖైదు తో పాటు 2000 రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి బి ప్రతిమ శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీముని మండలం వాడ్ల గ్రామానికి చెందిన డోకా బక్కయ్య కూతురు వసంత ను మహారాష్ట్రకు చెందిన వ్యక్తితో వివాహం జరిపారు. ఏడాదిన్నర తర్వాత బక్కయ్య ఇంటిముందు గల మహమ్మద్ సాబీర్ (30) వసంతతో ఉన్న పరిచయంతో ఆమెకు మాయమాటలు చెప్పి తీసుకొని వెళ్లి వివాహం చేసుకున్నాడు. ఈ సంఘటన తర్వాత బక్కయ్య తన కుటుంబంతో సహా బతుకుదెరువు కోసం చొప్పదండి మండలం మంగళపల్లి కి వచ్చి జీవిస్తున్నాడు. వసంతకు కూడా ఆర్థిక ఇబ్బందులు రావడంతో కుటుంబంతో సహా తండ్రి వద్దకు వచ్చి వారితో కలిసి జీవిస్తున్నది. వసంత భర్త సాబీర్ తాగుడుకు బానిసై 2017 అక్టోబర్ 13న రాత్రి తాగి వచ్చి భార్యతో గొడవపడి ఆమెను రోకలిబండతో తీవ్రంగా గాయపరచడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ సంఘటనపై బక్కయ్య చొప్పదండి పోలీసులకు ఫిర్యాదు చేయగా చొప్పదండి పోలీసులు సాబీర్ పై అత్యా నేరం కేసు నమోదు చేయగా అప్పటి సీఐ లక్ష్మీబాబు కేసు దర్యాప్తు జరిపి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ వింజమూరి వెంకటేశ్వర్లు కోర్టులో ప్రవేశపెట్టి వాదించారు. ఈ కేసులో సిడిఓ గా కె మధుసూదన్ వ్యవహరించారు. సాక్షాదారాలు పరిశీలించిన జడ్జి నిందితుడు సాబీర్ కు జీవితఖైదు తో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.